క్లుప్తంగా

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ

సామర్లకోట: మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత వర్షాకాలంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండక పోతే అంటు వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు. మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగంగా పూర్తయ్యేలా చూడాలన్నారు. మున్సిపల్ కార్యాలయం సమీపంలోని కాపు కల్యాణ మండపం పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అంతకు ముందు అయోధ్యరామపురంలో సత్తెమ్మ ఆలయం వద్ద జరుగుతున్న షెడ్ పనులను పరిశీలించారు. మఠంసెంటర్‌లో ఫౌంటెన్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎ.శ్రీవిద్య, ఇన్‌చార్జి చైర్‌పర్సన్ గోకిన సునేత్రాదేవి, మున్సిపల్ ఏఈ నరసింహారావు, అడబాల కుమారస్వామి, కౌన్సిలర్లు యార్లగడ్డ జగదీష్, బలుసు వాసు, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రహదారికి శంకుస్థాపన



రోడ్డుకు శంకుస్థాపన చేసిన కౌన్సిలర్ సురేష్ తదితరులు

సామర్లకోట: మాజేటినగర్‌లో లేవుట్ వేసి సుమారు 15 ఏళ్ల గడచినా ఇప్పటి వరకు రహదారి లేకపోవడంతో ఆ ప్రాంత ప్రజలు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చే క్రయ, విక్రయదారులు, ఉద్యోగులు, లేఖరులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ మేరకు 23వ వార్డు కౌన్సిలర్ సేపెని సురేష్ పోరాటం మేరకు మున్సిపల్ సాధారణ నిధుల నుంచి రూ.ఐదు లక్షలతో రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. ఈ మేరకు సురేష్ మంగళవారం రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ కె.శేఖర్, ఏఈ నరసింహమూర్తి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సేపెని రూప, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ లేఖర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ
డీపీఓ రవికుమార్



మాధవపట్నంలోని సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించిన డీపీఓ రవికుమార్

సామర్లకోట: ప్రజల ఆరోగ్యంపై పంచాయతీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్ సూచించారు. మంగళవారం ఉదయం మాధవపట్నంలో పారిశుధ్య, తాగునీటి క్లోరినేషన్ పనులను, సంపద తయారీ కేంద్రం నిర్వహణను ఆయన పరిశీలించారు. ప్రతి ప్రాంతం పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలన్నారు. సంపద తయారీ కేంద్రాన్ని విజయవంతంగా నిర్వహించడానికి తడిచెత్త, పొడి చెత్త సేకరించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ భైరవమూర్తి, పంచాయతీ కార్యదర్శి తోట సత్యం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు మండల సమావేశం

సామర్లకోట: ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం బుధవారం మధ్యాహ్నం ప్రారంభం అవుతుందని ఎంపీడీఓ కె.హిమమహేశ్వరి తెలిపారు. ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు, ఆయా గ్రామ సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు హాజరు కావాలన్నారు. ఆయా శాఖల వారీగా సమీక్ష జరుగుతుందన్నారు.

ప్రశాంత వాతావరణంలో జీవించాలి



చెందుర్తిలో గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై రామకృష్ణ

పిఠాపురం: ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో జీవించాలని, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని గొల్లప్రోలు ఎస్సై ఎన్.రామకృష్ణ ప్రజలకు సూచించారు. ఆయన ఆధ్వర్యంలో మంగళవారం గొల్లప్రోలు మండలం చెందుర్తిలో ప్రజలతో పోలీసులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు చేయవద్దని, విద్యార్థులు చదువులో రాణించి పోలీస్ డిపార్ట్‌మెంట్‌లోకి రావాలని సూచించారు. చెందుర్తి పరిసర ప్రాంతాలను సందర్శించి, డ్రోన్ సహాయంతో నేరాలు జరిగే ప్రదేశాలను గుర్తించి, వాటిని అరికట్టేందుకు చర్యలు చేపట్టడానికి కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో గొల్లప్రోలు పోలీసులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథి వైఎస్సార్



సామర్లకోట జగనన్న కాలనీ వద్ద వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పించిన దొరబాబు తదితరులు

నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కో ఆర్డినేటర్ దవులూరి

సామర్లకోట: రాష్ట్రంలో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డికే దక్కిందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ దవులూరి దొరబాబు అన్నారు. దీని కారణంగా ప్రజల గుండెలల్లో ఆయన సుస్థిర స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. మహానేత వర్ధంతి సందర్భంగా జగనన్న కాలనీలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు పేదలకు అందే బియ్యం రద్దు చేస్తే, రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత పేదల కోసం రూ.రెండు కిలో బియ్యం, ఆరోగ్యశ్రీ, 108, రైతులకు రుణమాఫీ, జలయజ్ఞం, ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో వేలాది మంది డాక్టర్లు, ఇంజినీర్లు అయ్యారని చెప్పారు. అటువంటి నేత మరణంపై నివాళులు అర్పించడం బాధగా ఉన్నా ఆయనను గుర్తు చేసుకోవడం జరుగుతోందన్నారు. ఆయన బాటలోనే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నడుస్తూ మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు. పట్టణంలో రాజీవ్‌గృహకల్ప, ప్రసన్నాంజనేయస్వామి ఆలయం వద్ద వైఎస్సార్ విగ్రహాలకు దొరబాబు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాలల్లో ఇన్‌చార్జి చైర్‌పర్సన్ గోకిన సునేత్రాదేవి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అయ్యారక సంఘు అధ్యక్షుడు ఆవాల లక్ష్మీనారాయణ, వైస్‌చైర్‌పర్సన్ ఊబా జాన్‌మోజెస్, ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ గుణ్ణం రాజబ్బాయి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు మన్యం చంద్రరావు, పార్టీ రాష్ట్ర యువజన విభాగం సహాయ కార్యదర్శి కరణం భాను, జిల్లా కార్యదర్శి తాటికొండ అచ్చిరాజు, పట్టణ పార్టీ అధ్యక్షుడు పాగా సురేష్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు తలారి దొరబాబు, పట్టణ బీసీ సంఘ అధ్యక్షుడు వేగు సత్యనారాయణ, మాజీ జెడ్పీటీసీ సభ్యులు అత్తిలి వెంకటసీతారామస్వామి, బంగారు కృష్ణ, పట్టణ పార్టీ మాజీ అధ్యక్షుడు మద్దాలి శ్రీను, మాజీ సొసైటీ ఉపాధ్యక్షుడు మోరంపూడి రమేష్, కౌన్సిలర్లు, వైఎస్సార్ యువసేన ఉమ్మడి జిల్లా కార్యదర్శి రెడ్డి శ్రీనివాసు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సేపేని రూప, పట్టణ మహిళా అధ్యక్షురాలు పాలిక కుసుమ, సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ వారా సుధాకర్, పార్టీ నాయకులు కానుబోయిన విజయకృష్ణ, కాపుగంటి కామేశ్వరరావు, ఇరుసుమళ్ల సాయి, నాగసబోయిన రాజబాబు, చిట్టుమాని శ్రీనివాసరావు, గోకేడ రాజా, పెండ్యాల అబ్బు, పాలిక చంటి తదితరులు పాల్గొన్నారు.



గొల్లప్రోలులో అన్నదానం చేస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

మండల పరిధిలో....

మండల పరిధిలోని వేట్లపాలెంలో వైఎస్సార్ విగ్రహానికి ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ నాయకులు పాల్గొన్నారు. పి.వేమవరం గ్రామంలో జెడ్పీటీసీ సభ్యురాలు ఎలిశెట్టి అమృత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. మాధవపట్నంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మేడిశెట్టి వీరభద్రం ఆధ్వర్యంలో నివాళ్లు అర్పించారు. ఉండూరులో ఉప సర్పంచ్ కొప్పిరెడ్డి రాధాకృష్ణ, పవరలో సర్పంచ్ వీరంరెడ్డి సీతామహాలక్ష్మీ ఆనంద్, నవరలో సర్పంచ్ దమ్మాల లక్ష్మణరావు, వీకే రాయపురంలో తలారి దొరబాబు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు వెలమర్తి బుల్లిరాజులు నివాళులు అర్పించారు. అలాగే మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు.

చిరస్మరణీయుడు వైఎస్సార్

పిఠాపురం: మహానేత, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చిరస్మరణీయుడని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వంగా గీతా విశ్వనాథ్ అన్నారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా పిఠాపురం నియోజకవర్గంలో ఆమె ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ నాయకులు వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలతో ఘన నివాళులర్పించారు. మహిళా విభాగం అధ్యక్షురాలు వర్ధినీడి సుజాత, ఉలవల భూషణం, రావుల మాధవరావు, తలిశెట్టి వెంకటేశ్వరరావు, పెదపాటి రాజేష్, పచ్చిమళ్ల జ్యోతి, పచ్చిమళ్ల అప్పలరాజు, బోను దేవ, వీఎస్ రెడ్డి, ముమ్మిడి శ్రీనివాసరావు, సోమరౌతు లలిత, వ్రజపు వీరేష్, బత్తిన రాజశేఖర్, కొత్తెం దత్తుడు, సయ్యద్ మొహిద్దీన్, అడపా రఘు, చింతాడ నీలవేణి, ఆలపు సుధారాణి తదితరులు స్థానిక పార్టీ కార్యాలయంలో, మున్సిపల్ కార్యాలయం వద్ద వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వంగా గీత మాట్లాడుతూ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి డాక్టర్ వైఎస్సార్ ప్రజల గుండెల్లో కొలువయ్యారని అన్నారు. గొల్లప్రోలులో నగర పంచాయతీలో వైఎస్సార్ సీపీ నేతలు మొగలి అయ్యారావు, జ్యోతుల భీముడు, తెడ్లపు నాగేంద్ర, మైనం రాజా, మొగలి అప్పారావు, దాసం పూజలు, ఇరుగుల రమేష్, మొగలి దొరబాబు, అంజురి రాంబాబు, చక్కపల్లి దివాణం, గంటా అప్పలస్వామి, రంది కృష్ణ తదితరులు వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం గొల్లప్రోలు నగర పంచాయతీ వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. గొల్లప్రోలు మండలం చేబ్రోలులో జెడ్పీటీసీ వులవకాయల నాగ లోవరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో సర్పంచ్ దొండపాటి లోవతల్లి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పుప్పాల బాబు, చల్లా విష్ణు, యలమంచిలి గంగారావు, సీలంక తాతారావు, కర్రి రాంబాబు, లోకారెడ్డి అప్పన్న దొర, ఓరుగంటి ప్రసాద నూజివీడు సూర్య, ఏడిద నరేష్, ఓరుగంటి రవి, బదిరెడ్డి కృష్ణ పాల్గొన్నారు. పిఠాపురం మండలంలో పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు తమ గ్రామాల్లో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించి ఆయన విగ్రహాలకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్తపల్లి మండలంలో..

కొత్తపల్లి: వాకతిప్పలో మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు ఆనాల సుదర్శన్ ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రావు చిన్నారావు, పిఠాపురం నియోజకవర్గ చేనేత విభాగం అధ్యక్షుడు గోపి హరిబాబు, కొప్పిశెట్టి నాగేశ్వరరావు, కొండమూరి కామేశ్వరరావు, కడలి సతీష్, బడే ఆశీర్వాదం, పందిరి బాపిరాజు, గౌరిసే సతీష్‌రెడ్డి పాల్గొన్నారు. ఉప్పాడ బీచ్ రోడ్డు సెంటర్‌లో ఎంపీటీసీ మేరుగు ఎల్లాజీ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కారే శ్రీనివాసరావు, బొండు రాంబాబు, గోగు బుజ్జీ, చొక్కా సింగన్న, గంటా శ్రీనివాస్, ఉమ్మిడి శ్యామ్, గౌరిసే కాపురెడ్డి, మేకా నాని, రాపర్తి శ్రీనివాస్, చొక్కా శివాజీ, కంభాల ధనరాజు, పెంకే రాంబాబు, పందిరి కుమారస్వామి, కారే కిరణ్, కంబాల యాకోబ్, పి.జాన్ పాల్గొన్నారు. నాగులాపల్లిలో వడిశెట్టి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు వైఎస్సార్‌కు ఘనంగా నివాళులర్పించారు.



పిఠాపురం పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న వంగా గీత, నాయకులు



వాకతిప్పలో వైఎస్సార్ విగ్రహానికి సుదర్శన్ ఆధ్వర్యంలో నివాళులర్పిస్తున్న నాయకులు



ఉప్పాడ బీచ్ రోడ్డు సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



సామర్లకోట మండలం పి.వేమవరంలో జెడ్పీటీసీ సభ్యురాలి ఆధ్వర్యంలో..

ప్రజల గుండెల్లో మహానేత పదిలం

పెద్దాపురం: ప్రజల గుండెల్లో మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిరస్థాయిగా నిలిచిపోతారని అటువంటి మహానేత పాలన మళ్లీ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమైందని నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కో–ఆర్డినేటర్ దవులూరి దొరబాబు అన్నారు. దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతిని మంగళవారం పెద్దాపురం అర్బన్, రూరల్ ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. స్థానిక మున్సిపల్ సెంటర్, సినిమా సెంటర్, కాండ్రకోట, సిరివాడ, ఉలిమేశ్వరం వద్ద ఉన్న మహానేత విగ్రహాలకు, గుడివాడ, కట్టమూరు, ఆర్‌బీ కొత్తూరు గ్రామాల్లో వైఎస్సార్ చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ సీఎం జగన్ తన తండ్రి, దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి అడుగు జాడల్లో నడుస్తూ పార్టీ, రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం ఎన్నికల ముందు ప్రకటించిన నవరత్న పథకాలను ప్రజలకు అమలు చేశారన్నారు. పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. అనంతరం ఆయా వార్డులు, గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో మహానేత విగ్రహాలకు పార్టీ నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బొడ్డు తులసీ మంగతాయారు, వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్ జెడ్పీటీసీ గవరసాని సూరిబాబు, పార్టీ రాష్ట్ర అయ్యరక విభాగం నాయకులు ఆవాల లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు త్సలికి సత్య భాస్కర్, విజ్జపు రాజశేఖర్, విడదాసరి రాజా, ఆరెళ్లి వీర్రాఘవులు, మున్సిపల్ కో–ఆప్షన్ సభ్యులు వాసంశెట్టి గంగ, షేక్ రఫీ, పార్టీ పట్టణ అధ్యక్షులు కాపగంటి కామేశ్వరరావు, జిల్లా నాయకులు బండారు వీరబాబు, నరాలశెట్టి త్రినాథ్, ఎస్సీ సెల్ నాయకులు బంగారు కృష్ణ, నాగబోయిన రాజుబాబు, నల్లల గోవిందు, గుర్రాల యాకోబు, జాలా దావీదు, ముమ్మన ప్రకాష్, చింతా శ్రీనివాసరావు, సామర్లకోట జెడ్పీటీసీ బొబ్బరాడ సత్తిబాబు, వైస్ చైర్మన్ ఊబా జాన్‌మోజెస్, పట్టణ అధ్యక్షుడు పాగా సురేష్, సేపేని సురేష్, కానబోయిన విజయ్, ఇరుపుమళ్ల సాయి, సుందరెడ్డి రాజు, బోనాసు గుర్రాజు, తాటికొండ అచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ సెంటర్‌లో వైఎస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దవులూరి దొరబాబు



కాండ్రకోటలో నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ తదితరులు

కాండ్రకోటలో..

మండలంలోని కాండ్రకోటలో వైఎస్సార్ వర్ధంతిని జెడ్పీటీసీ గవరసాని సూరిబాబు గ్రామ నాయకులతో కలిసి నిర్వహించి మహానేత విగ్రహానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ జోకా నానాజీ, ఎంపీటీసీ భద్రరావు, గవరసాని వీరాస్వామి, పల్ల గంగారావు, గంటా రామస్వామి, గవరసాని రాజశేఖర్, లక్కాకుల కృష్ణ, పీతా రాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని మర్లావలో వైస్ ఎంపీపీ మిరియాల రాజా ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.

పార్కుల్లో ఆహ్లాదం కరవు





పిఠాపురం రామా థియేటర్ వద్ద ఉన్న మున్సిపల్ పార్కులో సేద దీరుతున్న ఆవులు, యథేచ్ఛగా సంచరిస్తున్న శునకాలు

పిఠాపురం: చిన్నారుల ఆట పాటలకు, సందర్శకులకు ఆహ్లాద వాతావరణాన్ని అందించే పార్కులు పిఠాపురంలో జూ పార్కులను తలపిస్తున్నాయి. పిల్లలు, పెద్దలు ఆట విడుపు కోసం పట్టణంలోని పార్కులకు వస్తే అక్కడ కుక్కల స్వైరవిహారం, ఆవులు సంచరిస్తూ దర్శనమివ్వడంతోపాటు అపరిశుభ్ర వాతావరణం నెలకొనడంతో సందర్శలు వెంటనే వెనుతిరుగుతున్నారు. మున్సిపల్ అధికారులు కనీసం పార్కుల అభివృద్ధి, నిర్వహణపై దృష్టి సారించడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. పార్కులో సందర్శకులు అడుగు పెట్టలేని పరిస్థితి నెలకొందని స్థానికులు వాపోతున్నారు.

నేత్రదానంతో ఇద్దరికి చూపు



నేత్రదానంపై ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు

కరప: నేత్రదానం చేయడంవల్ల మరణానంతరం కూడా ఇద్దరికి కంటిచూపును ప్రసాదించి, వారి జీవితాల్లో వెలుగులు నింపవచ్చని ఆప్తాల్మిక్ ఆఫీసర్లు కె.చంద్రశేఖరరావు, ఎస్‌వీవీ సత్యనారాయణ అన్నారు. 40వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ శ్రీవిద్య ఆదేశాల మేరకు స్థానిక పీహెచ్‌సీలో మంగళవారం ఆశా వర్కర్లు, వైద్య సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో నేత్రదానం ఆవశ్యకతను వివరించి అవగాహన కల్పించారు. ఏ వయసు వారైనా నేత్రదానం చేయవచ్చన్నారు. మరణానంతరం నేత్రదానం చేసేలా గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. అనంతరం నేత్రదానం చేయండి, ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించండి అంటూ నినాదాలు చేస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. పీహెచ్‌సీ డాక్టర్ సయ్యద్ ఖతీజా సత్తారి అఫ్రోజ్, వైద్యసిబ్బంది మరియమ్మ, గోపి, వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానంపై అవగాహన

బాలాజీచెరువు: జాతీయ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా మంగళవారం పాదచారులకు అవగాహన కల్పించారు. బాదం బాలకృష్ణ ఐబ్యాంక్ వ్యవస్థాపకుడు బాలకృష్ణ మాట్లాడుతూ నేత్రదానంతో అంధుల జీవితాల్లో వెలుగులు ప్రసాదించవచ్చని, నేత్రదానంపై ఇప్పటికీ అవగాహన లేక ముందుకు రావడం లేదన్నారు. అవగాహన పెంచుకుని బంధువులతో పాటు స్నేహితులకు తెలియజేయాలని కోరుతూ కరపత్రాలు అందజేసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఐబ్యాంక్ సిబ్బంది నాని, రామ్ కుమార్ పాల్గొన్నారు.

వంగా గీత పరామర్శ

కొత్తపల్లి: ఉప్పాడకు చెందిన మత్స్యకారుడు వైఎస్సార్ సీపీ నాయకుడు నక్క జగన్నాథం తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. మంగళవారం జగన్నాథం కుటుంబాన్ని పిఠాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి, మాజీ ఎంపీ వంగా గీత పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు ఆనాల సుదర్శన్, వైస్ ఎంపీపీ మాదిరెడ్డి దొరబాబు, ఎంపీటీసీ మెరుగు ఎల్లాజీ, బొందు రాంబాబు, గోగు బుజ్జి తదితరులు ఉన్నారు.

పుష్కర నదీ జలాలతో వినాయకుడికి అభిషేకం



సంపత్ విజయ గణపతికి నదీ జలాలతో అభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు

బోట్‌క్లబ్: దేశంలో పుష్కరాలు నిర్వహించే 12 నదుల పవిత్ర జలాలతో వినాయకుడికి అభిషేకం చేశారు. స్థానిక డీసీ కార్యాలయం వద్ద ఉన్న సంపత్ విజయ గణపతికి మంగళవారం పుష్కర నదీ జలాలతో అభిషేకం చేశారు. గంగా, యమున, సింధు, కావేరి, సరస్వతీ, తుంగభద్ర, కృష్ణా, గోదావరి వంటి నదీజలాలు ఉన్న కలశాలతో మంగళ వాయిద్యాలతో నగరంలో పలు ప్రాంతాల్లో భారీ ఊరేగింపు నిర్వహించారు. జిల్లా దేవదాయశాఖాధికారి కనపర్తి నాగేశ్వర్రావు, ఆలయ ఈఓ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ అభిషేకం నిర్వహించారు.

స్కాలర్‌షిప్‌ను సద్వినియోగం చేసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న బర్రే నాగేశ్వరరావు

పెద్దాపురం: ఇంజినీరింగ్ విద్యార్థులకు రిలయన్స్ ఫౌండేషన్ కల్పిస్తున్న స్కాలర్‌షిప్‌ను సద్వినియోగం చేసుకోవాలని రిలయన్స్ ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ బర్రే నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని దివిలి కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం స్కాలర్‌షిప్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు కంప్యూటర్ రాత పరీక్ష నిర్వహించి మెరిట్ సాధించిన విద్యార్థులకు రూ.50 వేల చొప్పున నాలుగేళ్ల పాటు స్కాలర్‌షిప్ ఇస్తున్నట్టు తెలిపారు. పరీక్షలో పాల్గొనే విద్యార్థులకు కొన్ని అర్హతలు ఉంటాయని వాటిలో ఇంటర్మీడియెట్ 60 శాతం మార్కులు వచ్చి ఉండాలన్నారు. వార్షిక ఆదాయం రూ.2.5 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు ఉండవచ్చన్నారు. అర్హులైన విద్యార్థులకు త్వరలోనే పరీక్ష నిర్వహిస్తామని, ఆసక్తి కల్గిన విద్యార్థులు రిలయన్స్ వెబ్‌సైట్, రిలయన్స్ ఫౌండేషన్ టోల్ ఫ్రీ 18004198800 నెంబర్‌లో సంప్రదించాలని నాగేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

సంపూర్ణ అక్షరాస్యత సాధించేందుకు కృషి



పాఠాలు బోధిస్తున్న వయోజన విద్యా శాఖ ఉపసంచాలకుడు పసుపులేటి పోశయ్య

పిఠాపురం: అక్షరాస్యులు మాత్రమే సమాజంలో జరిగే అన్యాయాన్ని ప్రశ్నించగలరని తద్వారా అవినీతిని అరికట్టవచ్చని వయోజన విద్యా శాఖ ఉపసంచాలకులు పసుపులేటి పోశయ్య సూచించారు. పిఠాపురంలో సంపూర్ణ అక్షరాస్యత సాధించేందుకు వయోజన విద్యా శాఖ డైరెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా ఆదేశాల మేరకు మెప్మా కేంద్రంలో అక్షరాస్యతా కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పిఠాపురం నియోజకవర్గం వంద శాతం అక్షరాస్యత సాధించాలనే లక్ష్యంగా నిర్ణయించామన్నారు. ఉప్పాడ కొత్తపల్లిలో గతంలో జరిగిన అక్షర ఆంధ్రా ఉల్లాస్ కార్యక్రమంలో ఉపయోగించిన అక్షర వెలుగు వాచకాలు సేకరించి పిఠాపురంలో 7, గొల్లప్రోలు 3 అక్షరాస్యతా కేంద్రాలు ప్రారంభించామన్నారు. కాకినాడ జిల్లాలో సెప్టెంబర్ 8 అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం సందర్భంగా అన్ని కేంద్రాల్లో అభ్యాసన ప్రారంభించాలని నిర్ణయించామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ నామా కనకారావు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రానికి ఇన్వర్టర్ అందజేత

కొత్తపల్లి: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వాకతిప్పకు చెందిన జీజీహెచ్ అభివృద్ధి కమిటీ సభ్యుడు రావు అక్షయ్ బహూకరించిన ఇన్వర్టర్‌ను కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ చేతుల మీదుగా మంగళవారం అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు తదితరులు పాల్గొన్నారు.